## ఇంటింటి ప్రచారంలో పువ్వాడ వసంతలక్ష్మి


ప్రచారం నిర్వహిస్తున్న పువ్వాడ వసంతలక్ష్మి

ఖమ్మం, అక్టోబర్ 28: ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, పువ్వాడ అజయ్‌కుమా ర్‌ను గెలిపించాలని కోరుతూ ఆయన సతీ మణి వసంతలక్ష్మి శని వారం నగరంలోని 56వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లో ప్రతి ఇంటికి వెళ్లి మంత్రి చేసిన అభివృద్ధిని వివ రిస్తూ ఓట్లు అభ్యర్థించారు. మరింత అభివృద్ధి జరగాలంటే అజయ్‌ను మరోసారి గెలి పించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పైడిపల్లి రోహిణి, సుడా డైరెక్టర్ కొల్లు పద్మ, బీఆర్ఎస్ నగర ప్రచార కార్యదర్శి షేక్ షకీనా తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయం ప్రారంభం


ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఆర్‌జేసీ కృష్ణ

ఖమ్మం, అక్టోబర్ 28: నగ రంలోని బీఆర్ఎస్ పార్టీ 31వ డివిజన్ అసెంబ్లీ ఎన్ని కల కార్యాలయాన్ని ఆ పార్టీ అసెంబ్లీ ఎన్నికల జిల్లా సమ న్వయ కర్త గుండాల కృష్ణ శని వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. మంత్రి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో అభి వృద్ధి పరుగులు పెడుతుందని తెలిపారు. అజయ్‌కి ప్రజలు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. డివిజన్ ఇన్‌చార్జి దండగల రాంబాబు, నాయకులు వేముల వీరయ్య, వల్లెపు వీరభద్రం, తొట్టె వెంకన్న, వెల్లంపల్లి సుబ్బారావు, మొగిలి వీర భద్రం, నాగరాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

## బీఆర్‌టీయూ నగర అధ్యక్షుడిగా బుర్రి వినయ్

ఖమ్మం, అక్టోబర్ 28: బీఆర్‌టీయూ కార్మిక విభాగం ఖమ్మం నగర అధ్యక్షుడిగా నియమించిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగ డాల నాగరాజుకు, బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి పాల్వంచ కృష్ణకు, జిల్లా అధ్యక్షుడు ఎండీ పాషాకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బుర్రి వినయ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

### యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా పల్లా కిరణ్

ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా పల్లా కిరణ్‌ను నియమించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలతో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పల్లా కిరణ్‌ను ప్రకటించారు.

## అజయ్‌ను గెలిపించండి.. అభివృద్ధిని ఆకాంక్షించండి


ప్రచారం నిర్వహిస్తున్న ఎర్రా అప్పారావు

ఖమ్మం, అక్టోబర్ 28: ఖమ్మం నియోజకవర్గ బీఆర్ ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని బీఆర్ఎస్ 29వ డివిజన్ అధ్యక్షుడు ఎర్రా అప్పారావు కోరారు. శనివారం డివిజ న్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పత్తిపాక రమేష్, తురక వెంకన్న, ఆలస్యం చిన్న రవి, వల్లూరి వెంకటేశ్వర్లు, అంకిత తిరుమల రావు, పసుపులేటి రామకృష్ణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి

ఖమ్మం, అక్టోబర్ 28: ఖమ్మం నగరంలో కస్బాబజార్ నందు బోయ కులస్తుల ఆధ్వర్యంలో శనివారం వాల్మీకి జయంతి నిర్వహించారు. బోయ కుల సంఘ నాయ కులు ముందుగా వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి అనంతరం మాట్లాడారు. అన్నపు మల్లికార్జున్, దగ్గ శ్రీను, డాలు రామారావు, అన్నపు లక్ష్మయ్య, కందె ఉపేందర్, శ్రీను, పి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పటాకుల దుకాణాలకు దరఖాస్తు చేసుకోవాలి : సీపీ

మామిళ్లగూడెం, అక్టోబర్ 28: జిల్లాలో పటాకుల దుకాణాల ఏర్పాటు కోసం వ్యాపారులు నవంబర్ 5వ తేదీ లోపు పోలీస్ కమిషనర్ కార్యాలయానికి సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీపావళి పర్వదినాన్ని పుర స్కరించుకుని ఏర్పాటు చేసే దుకాణాల్లో వ్యాపారులు నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. పోలీస్, నగర పాలక, అగ్నిమాపక శాఖలు నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దరఖా స్తుతో పాటు ఏఈ-5 ఫామ్, సెల్ఫ్ అఫిడవిట్, చలానా రసీదు, ఆధార్ కార్డ్, ఫొటో జతపరచి కమిషనర్ కార్యాలయంలో అందజేయాలన్నారు. అక్రమంగా పటాకులు నిల్వ చేసినా, తయారు చేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీపావళి పండుగకు విక్రయదారులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

# అబద్ధాల కోరు వస్తున్నాడు.. తస్మాత్ జాగ్రత్త

పిలిచి మంత్రి పదవి ఇస్తే.. పార్టీకే మచ్చ తెచ్చిండు
విజ్ఞత లేని వ్యక్తి కేసీఆర్‌నే దూషించడం బాధాకరం
బీఆర్ఎస్ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి
పువ్వాడ అజయ్‌కుమార్



మంత్రిని సన్మానిస్తున్న జిల్లా యువజన నాయకుడు గాదె అనిల్‌కుమార్

రఘునాథపాలెం, అక్టోబర్ 28: కాంగ్రెస్ పార్టీ నుంచి ఓ అబద్ధాల కోరు వస్తున్నాడని.. ప్రజలు జాగ్రత్తగా ఉండా లని మంత్రి, బీఆర్ఎస్ ఖమ్మం నియోజ కవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. నా మీద ఓడిపోయి ఇంట్లో కూర్చుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ పిలిచి మంత్రి పదవి ఇస్తే.. పార్టీకే మాయని మచ్చలా తయారై.. కాంగ్రెస్‌లో చేరి దేవు డులాంటి కేసీఆర్‌ను దూషిస్తున్నాడ న్నారు. తుమ్మలను ముఖ్యమంత్రి కేసీ ఆర్ మిత్రుడు అని సంబోధిస్తే.. తుమ్మల మాత్రం గౌరవం లేకుండా దూషించడం బాధాకరమన్నారు. డీసీసీబీ చైర్మన్ కూరా కుల నాగభూషణం, ఏఎంసీ చైర్మన్ దోరే పల్లి శ్వేత, నాయకులు కొంటెముక్కల వెంకటేశ్వర్లు, వీరూనాయక్, మందడపు నర్సింహారావు, కుర్రా భాస్కర్‌రావు, తాతా వెంకటేశ్వర్లు, కొంటెముక్కల వెంక టేశ్వర్లు, మాళోతు రాంబాబు, కేతినేని సీతారామయ్య పాల్గొన్నారు.

### ప్రత్యర్థి పాత వెస్పా.. నేను స్పోర్ట్ బైక్ లాంటోడిని

మన ప్రత్యర్థి పాత వెస్పా మోడల్.. నేను స్పోర్ట్ బైక్ లాంటోడినని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. వెస్పా కావాలా.. స్పోర్ట్స్ బైక్ కావాలా అని అన్నారు. నగరంలోని మొగిలి పాపి రెడ్డి పంక్షన్‌హాల్‌లో జిల్లా యువజన నాయకుడు గాదె అనిల్‌కుమార్ అధ్యక్ష తన జరిగిన యువజన ఆత్మీయ సమ్మేళ నంలో మంత్రి మాట్లాడారు. ప్రత్యర్థి బండి కిక్ కొడితేనే స్టార్ట్ అవుతుం దని..నేను సెల్ఫ్ స్టార్ట్ లాంటోడినన్నారు. నేను భూమి పుత్రుడినని ఇక్కడే పుట్టాను.. ఇక్కడే చదువుకున్నట్లు పేర్కొ న్నారు. కానీ ప్రత్యర్థి అభ్యర్థులు ఇక్కడి వారా అనే విషయాన్ని ఆలోచించాల న్నారు. తుమ్మల నాగేశ్వరరావు స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డిని అనరాని మాటలు అన్న ట్లు గుర్తు చేశారు. మున్నేరు వరదల సమ యంలో నెవ్వక్కడికి పోయావని.. నేను అర్ధరాత్రి వరకు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం తో వరదల్లో చిక్కుకుపోయిన నా ప్రజ లను కాపాడుకున్నానన్నారు. కారు గుర్తు ను ప్రజల్లోకి తీసుకువెళ్లి విజయాన్ని అం దించాలని పిలుపునిచ్చారు. బీరెడ్డి నాగ చంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ రవి, కార్పొరే టర్ కోటి, రవి, శ్రీను, సత్యవర్ధన్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు విజయ్‌రెడ్డి, వలీ, జాని, రవి పాల్గొన్నారు.

### పుర ప్రముఖులను కలిసిన మంత్రి

ఖమ్మం, అక్టోబర్ 28: ఖమ్మం నగరం 12వ డివిజన్ నందు పలువురు పుర ప్రముఖులను మంత్రి అజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కలిసిన వారిలో కనపర్తి సీతయ్య, దేవరం వెంకటరెడ్డి (బోర్ వెల్), యాచవరపు శ్రీకాంత్‌రెడ్డి, కూచి పూడి దేవేంద్ర, నున్నా వెంకటేశ్వరావు, గుంటుపల్లి నర్సయ్య, సామినేని సురేష్, జాలాది వెంకటేశ్వర్లు, ఉట్ల మురళి, నల్లూరి రామారావు, కొనకంచి రాంచం దర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకొన్నారు.

# వచ్చేది, గెలిచేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

ఖమ్మంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా
మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్


మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, అక్టోబర్ 28: వచ్చేది, గెలిచేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని మంత్రి, బీఆర్ఎస్ ఖమ్మం నియోజక వర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. శని వారం ఖమ్మం నగరం 22వ డివిజన్ నందు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్య దర్శి పల్లా కిరణ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మాట్లాడారు. ఇక్కడ ప్రజలు నా వాళ్ళు.. నేను వాళ్ల బిడ్డను.. గడచిన 9 ఏళ్లుగా వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకున్నా అని అన్నారు. వచ్చే ఎన్ని కల్లో బీఆర్ఎస్ బ్రహ్మాండంగా గెలుపొందుతుందని, ప్రభుత్వం ప్రజలు అందించిన సంక్షేమాన్ని ప్రజలు గుండెల్లో ఉంచుకున్నారని వివరించారు. ఎన్నికల్లో బీఆ ర్ఎస్ అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డివిజన్ నుంచి 100 మంది యువత బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో శ్రీను, జేమ్స్, లక్ష్మణ, కోటేష్, కిరణ్, పిహ్వల్ సతీష్, ఎండీ ఆసిఫ్, సోను, ఎండీ పాషా, మ్యాక్స్, మహేష్, సాయి, రాము, చింటు, నవీన్, పండు, గణేష్, రాహుల్, శేఖర్, గోపి తదితరులు ఉన్నారు. వారికి మంత్రి కండువా కప్పి సాద రంగా ఆహ్వానించారు. మేయర్ పునుకొల్లు నీరజ, డీసీ సీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ పల్లా రోజ్ లీన, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖామర్, జడ్. సుధాకర్, దారా ప్రవీణ్, లక్ష్మీ, సుజాత, స్పందన, శ్రీకాంత్ , జగన్, శ్యామ్యుల్, తదితరులు ఉన్నారు

### మొహమూద్ ను పరామర్శించిన మంత్రి

ఖమ్మం నగరం 44వ డివిజన్ మైనారిటీ నాయకుడు షేక్ మొహమూద్ ఇటీవలే ప్రమాదవశాత్తు కిందపడి కాలుకు స్వల్ప గాయమైంది. చికిత్స పొందు తున్న మొహమూద్‌ను మంత్రి అజయ్ పరా మర్శించారు. వారి వెంట నాయకుడు పాలెపు వెంకటరమణ, సామినేని మోహన్ రావు, తిరుమలరావు, మోయిన్, జాని, శ్రీనివాస్ నాయక్, ఖలీల్ సతీష్ తదితరులు ఉన్నారు.

### ఖమ్మం అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే.. మంత్రి

రఘునాథపాలెం, అక్టోబర్ 28: ఖమ్మం అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి అజ య్‌కుమార్ పేర్కొన్నారు. 6వ డివిజన్ రస్తోగినగర్‌లో కార్పొరేటర్ నాగండ్ల కోటి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో బీఆ ర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టేలా ఓటు వేసి గెలిపించా లని విజ్ఞప్తి చేశారు. మాధవరావు, జానకిరామయ్య, నామా వెంకన్న, ఎలవెల్లి వెంకటరావు, వడ్డే రమేష్, చాంగంటి రమేష్, రత్నకుమారి, కమలమ్మ, పుష్ప, సులోచన, రాము, కేశమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొ న్నారు.

## బీఆర్ఎస్‌కు జై కొట్టిన టీ ప్రైవేటు ఉద్యోగుల సంఘం


మాట్లాడుతున్న సంఘం నాయకులు

ఖమ్మం సిటీ, అక్టోబర్ 28: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకే తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం నేతలు అన్నారు. శనివారం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హోట ల్‌లో ఏర్పాటు చేసిన సమావే శంలో వారు మాట్లాడారు. మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తమ సంఘం ఈ నిర్ణయం తీసుకున్నదన్నారు. సీఎం కేసీ ఆర్ సారథ్యంలో నిర్మాణమవుతున్న బంగారు తెలంగాణలో ప్రైవేటు ఉద్యోగు లంతా భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. అందరం కలిసి మంత్రి అజయ్‌ను గెలిపించి తీరు తామన్నారు. సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి సతీష్, వైస్ ప్రెసిడెంట్ షేక్ రెహమాన్, సభ్యులు కోటే శ్వరరావు, నరేంద్రగౌడ్, రామకృష్ణ, ఆసిఫ్ ఉర్ రెహమాన్ పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి ఓటే పునాది



మాట్లాడుతున్న నగర కమిషనర్ ఆదర్శ సురభి

మామిళ్లగూడెం, అక్టో బర్ 28: ప్రజాస్వామ్యా నికి ఓటే పునాది అని, ఓటు దేశ భవిష్యత్‌ను మార్చేస్తుందని ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభి అన్నారు. శనివారం కలె క్టరేట్‌లోని సమావేశ మందిరంలో అన్ని శాఖల ఉద్యోగులకు ఓటు హక్కు, సి విజిల్ యాప్‌పై నిర్వహిం చిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో ఉన్నది, సీరియల్ నెంబర్, పార్ట్ నెంబర్లపై అవగా హన కల్పించారు. ఓటర్లు ప్రతి ఒక్కరూ తమ ఓటు గురించి అవగాహన కలిగి ఉండా లని తెలిపారు. స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ కృషి చేయా లన్నారు. స్వీప్ నోడల్ అధికారి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా గెజి టెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, జిల్లా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అఫ్జల్ హసన్, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.